## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేదీ 8-3-2025** **సమయం. 1.10 గంటలు**

## ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశం కొనసాగుతోంది.
2. దేశ ఆర్ధికవృద్ధికి బ్యాటరీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించటం అవసరమని ఐటీ పరిశ్రమల మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు.
3. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పథకాన్ని ప్రారంభించనుంది.
4. నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంటలో SLBC సొరంగంలో 8 మంది కార్మికుల ఆచూకీ కోసం రోబోలతో సహాయక చర్యలు చేపట్టినట్టు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి పేర్కొన్నారు.

…………………………………………

**ALL PARTY**

కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కరించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై అన్ని పార్టీల ఎంపీలతో తలపెట్టిన సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్ లో జరుగుతోంది. కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్ లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోంది. కాగా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల తో పాటు రాష్ట్రానికి

సంబంధించిన ఎంపీలందరిని నిన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అయితే, బీజేపీ ఎంపీలు ఈ సమావేశానికి హాజరుకాలేదు. అప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాల కారణంగా ఈ సమావేశానికి మేం హాజరుకాలేకపోతున్నామని ఉపముఖ్యమంత్రికి రాసిన లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. PN& MSL

**WOMEN'S DAY**

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. మహిళా శక్తి సాధించిన విజయాలను, దేశానికి, సమాజానికి వారు చేసిన ప్రత్యేక సహకారాన్ని గౌరవించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని ద్రౌపది ముర్ము తమ సందేశంలో పేర్కొన్నారు.

**PM:** మహిళా దినోత్సవం పురస్కరించుకుని నారీశక్తికి వందనం అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**CM:** సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు.

**SITAKKA:** మహిళలను కూడా పురుషులతో సమానంగా చూడటమే మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని మహిళా స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్ నగర పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రన్ ఫర్ యాక్షన్-2025 ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

**KCR:** మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కే. చంద్రశేఖరరావు మాట్లాడుతూ..... మహిళా సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గుర్తు చేస్తూ... మహిళల భాగస్వామ్యంతోనే తెలంగాణ ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు.  కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు తమ పార్టీ కార్యాలయ్యాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు.

**SLBC**

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలో SLBC సొరంగంలో చిక్కుకున్నఎనిమిది మంది కార్మికుల ఆచూకీ కోసం సహాయక చర్యలు 15వ రోజు కొనసాగుతున్నాయి. IIT మద్రాస్ కు చెందిన నలుగురు రోబోటిక్ నిపుణుల బృందం సొరంగంలో గాలింపు చేస్తోంది. ఈరోజు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి టన్నెల్ వద్ద సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇలాంటి క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదని, 14 కిలోమీటర్ల సొరంగ మార్గం ఉండగా, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు కష్టంగా మారిందని చెప్పారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే సహాయక చర్యలు చేపడుతున్న వాళ్లకు సైతం ప్రమాదమని గుర్తించి, రోబోల సాయంతో సహాయక చర్యలు చేపట్టినట్టు మంత్రి పేర్కొన్నారు.

PTC, NAGAR KARNOOL

**FISHERIES**

హైదరాబాదులో ఈ రోజు మత్స్యశాఖ అంకుర పరిశ్రమల సదస్సు 2.0 ఈ మధ్యాహ్నం ప్రారంభమవుతుంది. హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో జరిగే ఈ సమావేశానికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హాజరవుతున్నారు. కేంద్ర మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పని చేసే ఫిషరీస్ విభాగం నిర్వహిస్తున్న ఈ సదస్సులో... మత్స్య రంగంలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ముఖ్యమైన

భాగస్వాములతో చర్చలు జరుపుతారు. మత్స్య ఆక్వా కల్చర్ రంగంలో అంకుర పరిశ్రమలకు ఉన్న అవకాశాల గురించి చర్చిస్తారు. PN

**I&B MINISTER**

రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ రోజు మహబూబ్ నగర్ నగర్ జిల్లా దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న మొదటి దశ గిగా సెల్ ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేశారు. బ్యాటరీల తయారీ రంగంలో ప్రఖ్యాత అమర రాజా సంస్థ 9500 కోట్ల రూపాయిల పెట్టుబడులతో రెండు దశల్లో చేపట్టిన గిగా ఫ్యాక్టరీల క్లస్టర్ దేశంలో ఈ మాదిరి తొలి కర్మాగారం.ఈ సందర్భంగా అశ్వనీ వైష్ణవ్ మాట్లాడుతూ... దేశ ప్రగతిలో బ్యాటరీ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో దేశ ఆర్థిక వృద్ధికి ఈ పరిజ్ఞనాన్ని ప్రోత్సహించటం అవసరమని చెప్పారు.

(Soundbyte- Ashwini)

అంతకుముందు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర బాబు మాట్లాడుతూ, పరిశ్రమలు, IT రంగాలతో పాటూ ముఖ్యంగా భవిష్యత్ పరిజ్ఞానాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ విధానాలాను రాష్ట్రం ప్రకటించిందన్నారు. సెమీ కండక్టర్ రంగంలో రాష్ట్రాన్ని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని శ్రీధర్ బాబు కోరారు. సెల్ ఉత్పత్తి, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ రంగంలో 4500 మందికి గిగా ఫ్యాక్టరీతో ప్రత్యక్షంగా ఉపాధి కల్పించనున్నట్లు అమర రాజా సంస్థ పేర్కొంది..-------- MSL/Strg Mhbngr

**I&B MINISTER:**

అంతకముందు విలేఖరులతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం మద్దతిస్తున్న మూడు ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు.

**(BYTE)**

-MSM

**WEATHER**

తెలంగాణలో ఈ రోజు, రేపు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని, ఎల్లుండి నుంచి 2 నుంచి 3 డిగ్రీలు క్రమంగా పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కొత్తగూడెం, భూపాలపల్లి, గద్వాల్, కామారెడ్డి, ఖమ్మం, మెదక్, పెద్దపల్లి, నారాయణపేట్ జిల్లాల్లో 40 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్తూ ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గత 24 గంటల్లో అత్యధికంగా మెదక్ జిల్లాలో 38 డిగ్రీల సెల్సియస్ కి పైగా గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. PN

**BJP-KISHAN REDDY**

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఈ మధ్యాహ్నం బీజేపీ నాయకులు సమావేశం కానున్నారు. ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ హాజరు కానున్న ఈ సమావేశంలో.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష చేపడతారు.

Desk

**మంచిర్యాల**

ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహాన్ని నిన్న రాత్రి కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి వసతి గృహంలోనే నిద్రించారు.

PTC, Manchiryala

**ASIFABAD**

ఆసిఫాబాద్ జిల్లాలో లే-అవుట్ ప్లాట్ల క్రమబద్దీకరణపై ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం డిస్కౌంట్ వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియపై జిల్లాలోని రియల్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన

మాట్లాడుతూ... ఈ నెల 31 నాటికి పూర్తి ఫీజు చెల్లించినవారికి 25 శాతం ఫీజు తగ్గిస్తామని చెప్పారు. PTC, Asifabad

**WARANGAL**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కోనాయిమాకుల గ్రామంలో సుభాషిని, కోమలత, రమాదేవి...ఈ ముగ్గురు మహిళలు కలిసి, శానిటరీ న్యాప్కిన్ లను తయారీ యూనిట్ ని ప్రారంభించి, ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సుభాషిని మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

**(BYTE)**

**PTC, Warangal**

**INDIRA MAHILA SHAKTHI**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పథకాన్ని ఈ రోజు ప్రారంభిస్తోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరినీ కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి సభలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆధ్యక్షతన జరిగే ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు. మహిళా సంఘాలు ఏడాది కాలంలో సాధించిన విజయాలతోపాటు మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను ఇందిరా మహిళాశక్తి మిషన్-2025లో పొందుపరిచారు. మహిళా సంఘాలు నిర్వహించే ఆర్టీసీ ఇందిరా మహిళా శక్తి బస్సులను కూడా ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచే ప్రారంభిస్తారు. ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభను పురస్కరించుకుని సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఆంక్షలు వర్తిసాయి. SDP

**లోక్ అదాలత్**

రాజీ మార్గంలో కేసుల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ రోజు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం అయితే కక్షిదారులు ఇద్దరు విజయం సాధించినట్లేనని ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**(BYTE)**

వనపర్తి జిల్లా న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.అర్.సునీత ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... హైకోర్టు వనపర్తి కోర్టులకు 3వేల కేసులను పరిష్కారించాలని లక్ష్యం నిర్దేశించిందని, ఇప్పటి వరకు 617 కేసులను పరిష్కరించామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ కోర్టుల లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని, రాజన్న సిరిసిల్ల జిల్లా  వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి అన్నారు.

పీటీసీ-వనపర్తి, సిరిసిల్లా, ఖమ్మం